# ఇన్‌స్పిరేషన్

కుడుపూడి రామకృష్ణ

సంక్రాంతి పండగ కావడంతో ట్రెయిన్ అంతా రద్దీగా వుంది. అనుకోకుండా తప్పనిసరిగా వెళ్ళవలసిన ప్రయాణం కావడంతో ఆ జనాలలోనే కష్టపడి ఎలాగైతే విండో పక్క సీటు సంపాదించాను. ఊహించని ప్రయాణం కావడంతో ఆ కిక్కిరిసిన ట్రెయిన్‌లాగానే నా మనసు కూడా ఆలోచనలతో అస్తవ్యస్తంగా వుంది. మా మావయ్యవాళ్ళు హైద్రాబాద్‌లోనే స్థిరపడ్డారు. వాళ్ళబ్బాయి వేణు సుసైడ్ ఎటెంప్ట్ చేయడంతో మా అమ్మ ఒకటే ఏడుపు లంకించుకుంది. వాడిని చూసిరావాలని మా అమ్మ బయలుదేరబోతుంటే నాన్న వారించి నన్ను వెళ్ళమని ఆజ్ఞ వేసాడు.

ఒకపక్క నేను డాక్టరనయిపోయి మా గ్రామాన్ని రోగరహిత గ్రామంగా చేసేయాలన్న నా ఆశయానికి కొద్దిరోజులలోనే అగ్నిపరీక్ష కావడంతో నేను తీవ్రంగా కష్టపడి చదువుతున్నాను. మరోపక్క వేణు నాకు ఫ్రెండ్ కాకపోయినా నేను ఈ రోజు డాక్టర్‌ని కావాలనుకోవడానికి ఇన్‌డైరెక్ట్‌గా వాడే కారణం.

నేనంటే వాడికి కోపమయినాగాని ఈ టైమ్‌లో అవన్నీ పట్టించుకుంటే





## అమృతాకు సంజయ్ క్లాసు

**సం**జూబాబా నుంచి ఈమధ్య అమృతా అరోరాకు పిలుపు వచ్చింది. కొత్త సినిమాలో రికమెండ్ చేస్తాడేమోనని హడావుడిగా వెళ్లింది. తీరాచూస్తే సార్ నారాజ్. అమృతా వేసిన గర్ల్‌ఫ్రెండ్ సినిమా సంజూకు అస్సలు నచ్చలేదు. కూచోబెట్టి అలాంటి సినిమాలో వేసినందుకు క్లాసు పీకాడు. రక్త్ సినిమాలో సంజూకు, అమృతాకు వేడెక్కించే పాట ఒకటి వుంది. కానీ ఈ పిల్ల ఇలాంటి బి క్లాసు సినిమాల్లో వేసి తన గ్లామర్ నేలపాలు చేస్తోందన్నది సంజూ ఫిర్యాదు. ఆ సినిమాలో అమృతా ఎకంగా సంజయ్, డినోమోరియా, సునిల్‌షెట్టిలకు వలవేసే నెరజాణగా వేస్తోంది. చాలా బాధ్యతగల పాత్రమరి.

ఎలా? అని మనసుకు సర్దిచెప్పి వాడితో ఎలాగైనా సరే మాట్లాడి నచ్చచెప్పాలని నిర్ణయించుకున్నాను. బయట నెమ్మదిగా వర్షం మొదలవ్వడంతో నా మనసు హాయిగా అనిపించింది. వేణుగాడితో చిన్నప్పటి జ్ఞాపకాలు గుర్తుకు రాసాగాయి.

ట్రెయిన్ వేగంగా దూసుకుపోతోంది. నా మనసు మరింత వేగంగా బాల్యంలోకి దూసుకెళ్ళిపోయింది.

అవి నేను ఆరవ తరగతి చదువుతున్న రోజులు. ఆరు కంప్లీట్ అయి ఏడులో అడుగు పెట్టడానికి మధ్యలో వారధిలా వచ్చిన సెలవులని నా గ్యాంగ్‌తో పూర్తిగా ఎంజాయ్ చేయాలనుకుంటున్న నాకు ఆ రోజే ఒక బ్యాడ్‌న్యూస్ తెలిసింది.

ఆ రోజు వేసవితాపానికి విసుగెత్తిన జనాలకు ఊరటనిస్తామన్నట్లుగా అకాలవర్షం మొదలవ్వడంతో జనాలు ఉబ్బితబ్బిబ్బయిపోయారు. చూస్తుండగానే వర్షం ఉధృతమైంది. ఇక నాకు నా గ్యాంగ్‌కి అయితే వర్షం వస్తే చెప్పలేనంత సంబరం. ఎందుకంటే -

"వర్షం వస్తే హాయిగా తడుస్తూ చిందులు వేయవచ్చు, జలుబు తెచ్చుకుని నాలుగు రోజులు స్కూల్‌కి పంగనామాలు పెట్టి ఇంట్లోవాళ్ళ అటెన్షన్‌ని మనవైపు తిప్పుకోవచ్చు, బోలెడన్ని కాగితపు పడవలు వదలొచ్చు. ఇంకా ఎన్నో సరదాలు... ఆనందాలు..." అందుకే మాకు వర్షం అంటే చచ్చేంత ఇష్టం. నా గ్యాంగ్‌కి నేనే లీడర్‌ని. దానితో వాళ్ళెప్పుడూ నా చుట్టూనే తిరుగేవారు.

ఆరోజు కూడా అలాగే నేను నా గ్యాంగూ మా ఇంటి అరుగుమీద కూర్చుని కాగితపు పడవలు వదులుతున్నాము. అప్పుడే మా అమ్మ పిలిస్తే లోపలికెళ్ళాను.

"వర్షంలో కూడా ఆ దిక్కుమాలిన ఆటలేంటిరా" అంటూ నా మీద గయ్‌(మంది.

"నా మీద కోపం వాడిమీదెందుకు చూపిస్తావ్!" అంటూ నాన్న విసుక్కున్నాడు.

"అసలేమయిందమ్మా!' అంటూ ఆశ్చర్యంగా అడిగాను.

"ఇంకా ఏమవాలిరా! హైద్రాబాద్ నుంచి మా అన్నయ్యవాళ్ళు వస్తున్నారు. మీ నాన్నని స్టేషన్‌కి వెళ్ళమంటే వర్షమని వంక పెడుతున్నాడు. అదే మీ నాన్నకి దగ్గర వాళ్ళయితే వెళ్ళకుండా ఇలాగే అంటాడా? ఈ వెదవ్వర్షం కూడా ఇప్పుడే వచ్చిచచ్చింది" అంటూ మళ్ళీ గయ్‌(మంది.

"మధ్యలో మావాళ్ళనెందుకు ఆడిపోసుకుంటావ్? సరేలే! ఇక తప్పుతుందా" అంటూ షర్ట్ వేసుకుని బయటికి నడిచాడు నాన్న.

'ఆ వేణుగాడు కూడా వస్తున్నాడా?' అంటూ కొంచెం కోపంగానే అడిగాను అమ్మని.

ఎలాగైతే నాన్నని స్టేషన్‌కి పంపించానన్న ఆనందమో లేక వాళ్ళ అన్నయ్యవాళ్ళు వస్తున్నారన్న సంతోషమో తెలియదుగాని నా కోపాన్ని కూరలో కరివేప లాగ తీసేసినట్లు అవున్రా అంటూ ప్రేమగా నన్ను నెత్తిమీద ఒకటి మొట్టి నవ్వుతూ లోపలికెళ్ళిపోయింది మా అమ్మ.

ఎక్కడో దూరంగా పడిన పిడుగు నా గుండెల్లోనే పడ్డట్టనిపించింది. ఎందుకంటే వాడొస్తే నాకసలు మనశ్శాంతే వుండదు. నేను నాలుగో తరగతిలో వుండగా ఒకసారి మా ఊరొచ్చాడు. ఎప్పుడూ నన్ను ఏడిపిస్తూ వుండేవాడు. వాడేమో దున్నలాగ వుండి నేను చీపురుపుల్లలాగ వుండేసరికి ఎక్కువసార్లు వాడిచేతిలో దెబ్బలు తిని నేనే ఓడిపోయేవాడిని. చుట్టాలబ్బాయని మా అమ్మ కూడా వాడినే ఎక్కువగా సపోర్ట్ చేసేది. మళ్ళీ ఇన్నాళ్ళకు వస్తున్నాడు. ఇప్పుడెంత బలిసాడో అని మనసులోనే కసితీరా తిట్టుకున్నాను.

అయినా రానీయ్! నాకేంటి భయం. అప్పుడంటే ఒక్కడినే! మరి ఇప్పుడో... నేను ఏదంటే దానికి సై అనే నా గ్యాంగ్ నా పక్కనే వుంది వాడేమన్నా ఎదవ కటింగులిస్తే మేమంతా కలిసి వాడిని కుమ్మేయమూ.. అని మనసుకు ధైర్యం చెప్పుకుని ఆ సంగతి మా గ్యాంగ్‌తో చెప్పాను.

'వాడికోసం నువ్వెందుకురా అంత భయపడ్తావు?' నీ చుట్టూ మేమందరమూ లేమూ? నీ మీద వాడి చేయ్యేకాదు, వేలు కూడా వెయ్యనీయము. నిన్నేమన్నా అంటే కైమ... కైమా.... చేసేయమూ" అంటూ నా భుజం తట్టారు. దానితో నాకెక్కడలేని ధైర్యం వచ్చేసింది.

నన్ను చూసి భయపడాలన్న ఉద్దేశ్యంతో నేను - నా గ్యాంగ్ మధ్యలో కూచుని వాడికోసం ఎదురుచూస్తున్నాం. వాళ్ళు రానే వచ్చారు.

'ఎలాగున్నావురా చందూ?' అంటూ మా అత్తయ్య, మావయ్య పలకరించారు. కాని ఆ వేణుగాడి జాడ మాత్రం ఎక్కడా కనిపించలేదు. ఏదో ముక్తసరిగా బాగానేవున్నాను అంటూ ఆ వేణుగాడు ఎక్కడా? అని ఆతృతగా ఎదురు చూస్తున్నాను.

ఇంతలో దూరంనుంచి నాన్న, వాడు కలిసి వస్తున్నారు. నేననుకున్నట్లే వాడు బాగా బలిసాడు. వాడు వస్తుంటే నాకైతే ఇంచుమించు పిల్లఏనుగు

నడిచివస్తున్నట్లే అనిపించింది. వెంటనే నా గ్యాంగ్ మీద అటూ ఇటూ చేతులేసి ఠీవిగా నువ్వు నన్నేం చేయలేవన్నట్లు దర్జాగా కాళ్ళు మీద కాళ్ళు వేసుకుని వాడి కళ్ళల్లోకే చూస్తున్నాను. మమ్మల్ని అంత మందిని చూసేసరికి వాడికి భయం వేసినట్లుంది. వెంటనే కళ్ళు దించేసుకున్నాడు. నేను విజయ గర్వంతో ఆరోజు రాత్రి హాయిగా నిద్రపోయాను.

తర్వాత రెండురోజుల వరకూ మమ్మల్ని చూసి తప్పించుకు తిరిగేవాడు ఆ తర్వాత ఒకరోజున -

నా క్లోజ్‌ఫ్రెండ్ శంభూగాడు నేనూ కలిసి పక్కూరిలో ఆడుతున్న గ్యాంగ్‌లీడర్ సినిమాని ఏడవ సారి చూసి వచ్చేసరికి నా గ్యాంగ్ అంతా చెల్లాచెద రయిపోయింది. మా ఇంటికి దూరంగా ఉన్న మామిడితోటలో కనిపిస్తున్న ఆ దృశ్యాన్ని చూసి నేను చాలా షాక్ అయ్యాను.

ఆ వేణుగాడు చాక్లెట్‌లు ఇచ్చి ప్రలోభపరచుకున్నాడో లేక సిటీ పోకడలు పోయి మాయమాటలు చెప్పి లోబరచుకున్నాడో తెలియదు గాని నా గ్యాంగ్‌లోని శంభూగాడు తప్ప మిగతా ఆరుగురూ బెల్లం చుట్టూ చేరిన చీమల్లాగ వాడిచుట్టూ చేరి నవ్వులతో కేరింతలు కొడుతున్నారు. నాకైతే గ్యాంగ్ లీడర్ సినిమాలోని చిరంజీవిలాగ వాళ్ళందరినీ నేనొక్కడినే చితకబాదేయాలన్నంత కోపంతో కొదమ సింహంలా ముందుకురికాను.

"ఒరేయ్ ఇటురండిరా!" అన్నాను కోపంగా. కానీ ఒక్కడూ రాలేదు. దానితో వేణుగాడు నన్ను చూసి కిసుక్కున నవ్వాడు. వాళ్ళు కూడా దానికి వంత పలికారు. నాకు మరింత చిర్రెత్తుకొచ్చి వాళ్ళ దగ్గరకంటూ వెళ్ళి "ఏరా రమ్మంటే వినబడట్లేదా? లేకపోతే వొళ్ళు బాగా బలిసిందా?" అంటూ ఇంకా గట్టిగా అరిచాను.

"ఈ రోజునుంచీ మాకు వీడే లీడర్" అంటూ వేణుగాడి చేయిని పైకి లేపారు. దానితో వాడు ఇంకో వెకిలి నవ్వు నవ్వి చూసావురా ఒక్కరోజులో నీ గ్యాంగ్‌ని నావైపు ఎలా తిప్పేసుకున్నానో దటీజ్ వేణు అంటూ పోజిచ్చాడు.

ఇంతలో శంభూగాడు నా దగ్గరకొచ్చి "ఇక లాభం లేదురా నువ్వింక రఫ్ఫాడించేయాల్సిందే. లేకపోతే 'నేనే గ్యాంగ్‌లీడర్‌ని... నేనే గ్యాంగ్ లీడర్‌ని...' అంటూ నువ్విచ్చే పోజులన్నీ గోదారిలో కలిసిపోతాయి" అంటూ నన్ను మరింత రెచ్చ గొట్టాడు. నాకైతే పిచ్చికోపం వచ్చేసింది.

అసలే గ్యాంగ్‌లీడర్ సినిమా అప్పుడే చూసి వచ్చానేమో ఆ ఆవేశంలో వేణుగాడిని గట్టిగానే కొట్టేసాను. ఆ దెబ్బకి వాళ్ళంతా భయపడి మళ్ళీ నా పక్కకొచ్చేసారు.

వాడు కోపంగా "నన్ను ఒక్కడినే చేసి కొట్టడం కాదురా నీకు నిజంగా దమ్ముంటే, నాతో చదువులో పోటీపడి ఎక్కువ మార్కులు తెచ్చుకో అప్పుడు నేనే ఒప్పుకుంటాను - ఈ గ్యాంగ్‌కి నువ్వే లీడర్‌వని. నాకన్నా నువ్వే బలవంతుడివని" అంటూ తెలివిగా నాతో ఛాలెంజ్ చేసి నన్ను డైలమాలో పడేసాడు.

వెంటనే మా శంభూగాడు ఆవేశంగా ముందుకు దూసుకువచ్చి "అంటే మా పల్లెటూరోళ్ళు చదువు రాని దద్దమ్మలు మీరే, కాన్వెంటులలో చదివి మాకన్నా మంచిమార్కులు తెచ్చుకుంటారనేగా నీ ఉద్దేశ్యం" అని అన్నాడు.

"అది వేరే చెప్పాలా" అంటూ వ్యంగ్యంగా నవ్వాడు వాడు.

దానితో నాకు చిరెత్తుకొచ్చి "సరే ఇప్పుడొచ్చే సెవెన్త్‌క్లాస్‌లో గనుక నీకన్నా ఎక్కువ మార్కులు తెచ్చుకోకపోతే నాపేరు చందూనే కాదు" అంటూ



## ప్రియాంక తొలిముద్దు

కొత్త పిల్లల్లో ప్రియాంక చాలా గట్టిది. చస్తే బయటపడదు. తొలిముద్దు, తొలిప్రేమ గురించి అడిగితే అలాంటివేమీ లేవంటుంది. అందరూ చెబుతుంటే నీకెందుకు సిగ్గని కాస్త లైనులో పెడితే ఒక్కోటి మెల్లిగా గుట్టు విప్పుతుంది. మొదటిముద్దులో మజా తను తొమ్మిదో క్లాసులోనే రుచి చూసిందట. మొదటిసారిగా బాయ్‌ఫ్రెండ్ జతకూడింది కూడ ఆ సంవత్సరమేనట. "ఆరోజు బెల్ కొట్టేశారు. హడావుడిగా క్లాసుకు వస్తుంటే వరాండాలో పుస్తకాలన్నీ కింద పడిపోయాయి. అతను వచ్చి పుస్తకాలన్నీ ఏరిపెట్టాడు. అప్పటికి మిగతా పిల్లలంతా గదిలోకి వెళ్లిపోయారు. పుస్తకాలు ఇచ్చినట్టే ఇచ్చి అతను చటుక్కున నన్ను గుంజుకుని ముద్దుపెట్టుకున్నాడు. బిత్తరపోతూ అలాగే క్లాస్‌కి వెళ్లాను. ఈ రోజుకీ ఆ రుచి నాకు గుర్తే" అంటుంది ప్రియాంక.

ప్రతిసవాల్ చేసాను.

దానికి వాడు "సరే" అన్నాడు.

తర్వాత వాళ్ళు హైద్రాబాద్‌కి వెళ్ళిపోయారు.

ఇక అప్పటినుంచీ మొదలయ్యాయి నా కష్టాలు. అసలే మనకీ చదువుకీ ఆమడదూరం. కాని, చదవక తప్పని పరిస్థితి. లేకపోతే నేను వేరే పేరు వెతుక్కోవాలి. ఇంకా నా గ్యాంగ్ ముందు అభాసుపాలైపోతాను. ఎంత కష్టమైనా సరే భరించి వాడికన్నా ఎక్కువ మార్కులు తెచ్చుకుని వాడి పొగరు అణచాలని నిర్ణయించుకున్నాను. ఒక్కో రాత్రయితే వాడు కలలోకి కూడా వచ్చి నన్ను రెచ్చగొట్టేవాడు. దానితో ఎప్పుడూ వాడు చేసిన ఛాలెంజే గుర్తుకొచ్చి రాత్రింబవళ్ళు ఎంతో కష్టపడి చదివేవాడిని.

అప్పటివరకు స్కూల్లో అనామకుడుగా ఉండే నాకు కొంచెం కొంచెం గుర్తింపు రాసాగింది. వాడితో ఛాలెంజ్ వల్ల అయితేనేమి, గుర్తింపువల్ల అయితేనేమి నాలో ఇంకా పట్టుదల పెరిగింది. చివరికి ఎంతో కష్టపడి చదివి ఎలాగైతే ఫైనల్ ఎగ్జామ్స్ రాసాను.

రిజల్ట్ వచ్చినాక నన్ను చూసి నేనే ఆశ్చర్యపోయాను. నా పేరు ఊరు మొత్తం మార్మోగిపోయింది. ఎందుకంటే ఆ స్కూల్ పెట్టినప్పటినుంచీ ఇప్పటివరకూ ఎవరికీ అన్ని మార్కులు రాలేదట. కనీసం దరిదాపుల్లో కూడా ఎవరూ లేరు. బాగా చదవడం వల్ల ఎలాంటి గుర్తింపు వస్తుందన్న విషయం అప్పుడే తెలిసింట నాకు.

ఇక అప్పటినుంచీ నేను వెనుదిరిగి చూడలేదు. టెన్త్ క్లాస్‌లో అయితే జిల్లాస్థాయిలోనే మొదటి ర్యాంక్ వచ్చింది. కాని వేణు మాత్రం మా ఊరికి రావడమే మానేసాడు. అప్పుడప్పుడూ చుట్టాల పెళ్ళిళ్ళు, ఫంక్షన్‌లలో కలిసినప్పుడు నేను మాట్లాడినా వాడు మాట్లాడేవాడు కాదు. మూడునెలల క్రితమే వాడిని చూసి మాట్లాడాలని ట్రై చేసాను. కాని వాడు నా ముఖం చూస్తేనే మహాపాపం అన్నట్లు ప్రవర్తించాడు.

"అంత గట్టిగా వర్షం పడుతుంటే కిటికీ తెరిచి కూచున్నావేందయ్యా. చినుకులు లోపలికొస్తున్నాయి. ఆ కిటికీ మూసేయ్" అని నా పక్కనే కూచున్న పెద్దాయన అనేసరికి ఈ లోకంలోకి వచ్చాను. ఎట్టకేలకు హైద్రాబాద్ చేరుకున్నాను.

మావయ్యవాళ్ళ వాకిట్లో అడుగుపెట్టేసరికి 'ఏరా ఇన్నాళ్ళకు గుర్తొచ్చామా? సరేలే ఇప్పటికైనా వచ్చావు' అంటూ 'ఏమేవ్ ఎవరొచ్చారో చూడు' అంటూ అత్తయ్యని పిలిచాడు మావయ్య.

"అమ్మా, నాన్నా ఎలా వున్నారు బాబూ?" అంటూ ఆప్యాయంగా పలకరించింది అత్తయ్య.

"బాగానే వున్నారు" అంటూ "అసలు వేణు ఎందుకట్లా చేసాడు?" అని అడిగాను.

"ఏం చెప్పమంటావు బాబు? ఒక్కడే కొడుకు కదా అని గారాబంగా పెంచితే ఆ గారాబమే ఈ రోజున మా కొంప ముంచింది. ఇంకా ఎన్నాళ్ళని ఆ డిగ్రీలోనే వుంటావురా. నీ వయసువాడే అయినా ఆ చందూని చూడు రేపో మాపో డాక్టర్ కాబోతున్నాడు. నువ్వూ వున్నావు ఎందుకు? ఎందుకూ పనికి రాకుండా పోతున్నావు అని కొంచెం గట్టిగానే అనేసరికి 'నేనంటే మీకసలు ప్రేమ లేదు' అంటూ లోపలికెళ్ళి తలుపేసుకున్నాడు. ఇది మామూలే కదా అని మేమూ పెద్దగా పట్టించుకోలేదు. కానీ ఎంతకీ వాడు బయటికి రాకపోయేసరికి మాకు డౌటొచ్చి బలవంతంగా డోర్ తెరిచాం. అంతే!" అంటూ ఇక ఆమె చెప్పలేకపోయింది. ఆమె కంఠంలో సన్నని వణుకు, కళ్ళల్లో నీటిపొర చూసేసరికి నాకు చాలా బాధేసింది.

"సరే నేనెళ్ళి వాడితో మాట్లాడి వస్తాను" అంటూ సరాసరి వాడి రూమ్‌లోకి వెళ్ళేసరికి మాట్లాడటం ఇష్టం లేదన్నట్లు నన్ను చూసి ముఖం అటు తిప్పేసుకున్నాడు.

కాని, నేను పట్టు వీడని విక్రమార్కుడులా "నన్ను చూడటం నీకిష్టం లేకపోతే కనీసం నేను చెప్పేదయినా విను వేణు" అంటూ చెప్పడం ప్రారంభించాను.

"నీకు గుర్తుందో లేదో గాని చిన్నప్పుడు నువ్వు నన్ను తెగకొట్టి ఏడిపించేవాడివి. అప్పట్లో నీమీద నాకు చాలా కోపం ఉండేది. తర్వాత నువ్వు నాతో ఛాలెంజ్ చేసాక అప్పటివరకూ అల్లరిచిల్లరగా తిరిగే నేను పట్టుదలతో బుద్ధిగా చదవటం అలవాటు చేసుకున్నాను. దానిద్వారా తోటివిద్యార్థుల గుర్తింపు, ఉపాధ్యాయుల మెచ్చుకోలు, చదవడం వల్ల వచ్చే లాభాలు అన్నీ తెలిసాయి. వేణువల్లే కదా నేను ఇంత బాగా చేయగలను అని తెలుసుకున్నాను. దాంతో నీమీద కోపం కాస్తా ఇష్టంగా మారింది. ఒకవిధంగా నువ్వే నాకు ఇన్‌స్పిరేషన్. ఆరోజు నీవు ఆ ఛాలెంజ్ చేయకపోతే ఈరోజు నేను ఖచ్చితంగా ఇలా వుండేవాడిని కాదు."

నా మాటలు వాడిమీద బాగానే పనిచేసినట్లున్నాయి. అటునుండీ నావైపు తిరిగాడు. ఇక నేను ఉత్సాహంగా చెప్పడం కొనసాగించాను.

"నువ్వు బాగా చదువుతావని నాకు తెలుసు. ఇప్పటికైనా మించిపోయిందేమీ లేదు. అనవసరమైన పట్టింపులకు పోకుండా రేపు నేను గొప్పవాడిని కావాలంటే ఈరోజు తప్పకుండా కష్టపడాలి - ఇదంతా చేసేది ఎవరికోసమో కాదు నేను ఆనందంగా జీవించాలంటే ఇదంతా తప్పనిసరి అని అనుకుని మళ్ళీ పట్టుదలతో ప్రయత్నించు. నువ్వు తప్పకుండా గెలుస్తావు. నీలో ఆ పవర్ ఉందని నాకు తెలుసు" అన్నాను.

"ఒక్కసారైనా అత్తయ్య మావయ్యల గురించి ఆలోచించావా? ఒక్కగానొక్క కొడుకువని చిన్నప్పటి నుంచీ నువ్వేదడిగినా కాదనకుండా క్షణాల్లో ఏర్పాటు చేసి నిన్నెంత ప్రేమగా చూసుకునేవారు? అలాంటివారికి ఇప్పుడు నువ్వేం చేస్తున్నావు? వాళ్ళకి నిద్రాహారాలు లేకుండా, మనశ్శాంతి లేకుండా బాధ పెడ్తున్నావు. నీకోసం వాళ్ళు ఎంత కుమిలిపోతున్నారో ఒక్కసారి ఆలోచించు వేణు. ఇక ఆపై నీ ఇష్టం" అని కొంచెం సీరియస్‌గానే మళ్ళీ చెప్పాను.

తర్వాత కొంచెంసేపు మా ఇద్దరిమధ్యా మౌనం రాజ్యమేలింది. ఇంకేం మాట్లాడాలో నాకు అర్థం కాక "సరే ఇక నేను ఉంటాను. టేక్ కేర్. ఐ విష్ ఫర్ యువర్ బ్రైట్ ఫ్యూచర్" అంటూ లేవబోయాను.

వెంటనే వాడు కూడా లేచి నా చేయి పట్టుకుని "ఫ్రమ్ నౌ వుయ్ ఆర్ ఫ్రెండ్స్" అంటూ "మమ్మీ టూ కాఫీస్" అని గట్టిగా చెప్పి నన్ను చూసి నవ్వాడు.

నాకు చాలా ఆనందంగా అనిపించింది.

"నిన్ను చాలా బాధపెట్టాను. దానికి ఐయామ్ సారీ. అలాగే మన బాల్యంలో నేను నీకు ఇన్‌స్పిరేషన్ అని చెప్పావు కదా! కాని ఇప్పటినుంచీ నువ్వే నాకు ఇన్‌స్పిరేషన్" అంటూ ఇంకా ఏవేవో చెప్తున్నాడు గాని నాకవేం వినిపించట్లేదు. వాడు మారుతున్నాడు. అదే నాకు చాలా హాయిగా అనిపిస్తుంది.

ఇంతలో అత్తయ్య, మావయ్య లోపలికొచ్చారు. వేణుగాడి ముఖంలో నవ్వు చూసి వాళ్ళ ముఖాలలో ఎంత ఆనందమో చెప్పలేను.

"సరే నేనిక వెళ్తాను మావయ్య. అవతల ఎగ్జామ్స్‌కి ప్రిపేర్ కావాలి" అంటూ అక్కడినుంచి లేచాను.

కనీసం ఆ రోజైనా వుండమని బలవంతం పెట్టడంతో ఆ సాయంత్రం వరకు వాళ్ళతోనే గడిపి నా రోగపీడిత గ్రామం గుర్తుకు రావడంతో వాళ్ళను కన్విన్స్ చేసి ఆనందంగా అక్కడినుంచి సెలవు తీసుకున్నాను.



## అరికాళ్ల మంటలు తగ్గడానికి...

అరికాళ్లు, చేతుల్లో మంటగా ఉండి నొప్పి అనిపిస్తే ఈ కింది విధంగా చేసి చూడండి.

★ నల్లేరు కాడల పసరు తీసి అరికాళ్లకు, చేతులకు మర్దిస్తే మంటలు, నొప్పి త్వరగా తగ్గుతాయి.

★ దొండాకు, నల్ల ఉమ్మెత్తాకు, చిక్కుడాకుల పసరులను అరతులం చొప్పున కలిపి తీసుకుంటే కాళ్ల మంటల నుంచి ఉపశమనం లభిస్తుంది.

★ రేగాకును అన్నం కలితో నూరి కవ్వంతో చిలికి ఆ నురుగును కాళ్లకు, చేతులకు పట్టిస్తే మంటలు తగ్గిపోతాయి.

★ నాచును అరికాళ్లకు, చేతులకు కట్టినా మంటలు నశిస్తాయి.

★ ఆముదాన్ని అరికాళ్లకు, పాదాలకు బాగా మర్దించినా మంటలు తగ్గిపోతాయి.